

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,27 జనవరి 2026

8 పేజీలు


## జిల్లా ప్రగతిపథంలో ఉంచేందుకు

# పునరంకితమవ్వాలి

- అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ సంబరాలు
- జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాను అన్ని రంగాలలో ప్రగతిపథంలో ఉంచేందుకు అందరూ పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవంవేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈసందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోఅమలుజరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసంఎన్నోత్యాగాలుచేసి, స్వరాజ్యయజ్ఞం లో తమప్రాణాలను అర్పించిన స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను మననం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంక్షేమంతోపాటు, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూఅభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా ప్రభుత్వం సుపరిపాలన చేస్తోందన్నారు.స్వర్ణాంధ్ర@2047విజన్ కార్యాచరణ కు ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను అమలు చేయాలన్నారు.పీ4కార్యక్రమం ద్వారాజిల్లాలోని 71వేల876బంగారు కుటుంబాలజీవన ప్రమాణాల ను మెరుగుపరిచేందుకు 5వేల 519 మార్గదర్శకు లను గుర్తించామన్నారు. ఖరీఫ్‌లో 46 వేల 995 మంది రైతులనుండి 4.15లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 920 కోట్ల రూపాయలకు పైగా రైతుల కాతలకు24గంటలలోగా జమచేశామ న్నారు. జిల్లాలో పిఎంఎఫ్ఎంఈ పథకంలో 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించామన్నారు. జిల్లాలో కోకో పంట నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు 2వేల ప్రైమరీ ప్రాసెసింగ్

- తరువాయి 2లో..

## సంతృప్త స్థాయిలో

# అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాలు

- పెరేడ్ గ్రౌండ్లో వైభవంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం,మేజర్‌న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పెరేడ్ కమాండర్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్మడ్ రిజర్వు, సివిల్ మెన్, ట్రాఫిక్ కాంటింజెంట్, ఎస్.టి.ఎఫ్ కాంటింజెంట్, విమెన్ కాంటింజెంట్, హోంగార్డ్స్ దళాలుగౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశాన్ని అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలప్రదర్శనను తిల కించి, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు.పలుశాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు.ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాక వెంకటసత్యనారాయణ,జిల్లా సూపరిం టెండెంట్ ఆఫ్‌పోలీస్ అద్నాన్ నయీం అస్మి, శాసన సభ్యులు ,రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీచైర్మన్‌పులపర్తి రామాంజనేయులు,జిల్లాజాయింట్‌కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, భీమవరం ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు,పోలీస్,రవాణా అగ్నిమాపక శాఖ అధికారులు,స్వాతంత్రసమరయోధుల కుటుంబ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు,ప్రజలు, విద్యార్థిని,విద్యార్థులు, తదితరు లు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందేశమిస్తూ భారత దేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించి 77వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1950 జనవరి 26న ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యాంగ

- తరువాయి 2లో..

## రథోత్సవాన్ని ప్రారంభించిన మంత్రి పార్థసారధి



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి కొండపై 15వందల సంవత్సరాల క్రితం స్వయంభూ గా వెలసిన యున్న శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహస్వామి వారి' రథసప్తమి' వేడుకలు కన్నుల పండువగా నిర్వ హించారు. సోమవారం రథోత్సవం సందర్భంగా ఆగిరిపల్లి కొటాయి సెంటర్లో ప్రత్యేక పూజలు చేసి,రథోత్సవాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రికొలుసు పార్థసారధి ప్రారంభించారు.ఈఉత్సవాలకుఆగిరివల్లి భక్తజన సంద్రమైంది. గ్రామం అంతా

- తరువాయి 2లో..

## ఏలూరు జాతరలో

# జన సునామీ!

- గంగానమ్మను సాగనంపే క్రతువులో వేలాది మంది భక్తులు
- కిట కిటలాడిన నగరం - అంచనాలకు మించి ప్రజలు రాక !
- గతం కంటే ఈసారి జాతర విభిన్నం - ముగిసిన ఐదు వీధుల జాతర





**ఏలూరు,సూర్యప్రతినిధి :** ఏలూరులో గంగానమ్మ జాతరలో జనసునామీ కనిపించింది. ఎక్కడికక్కడ సోమవారం ఉదయం నుంచి తూర్పు వీధి దగ్గర నుంచి దక్షిణపు వీధి,ఆదివారపు పేట,లక్ష్మీ వారపు పేట, పవర్ పేట అంతట భక్త జనసంద్రం. ఇసుక వేస్తే రామన్నంతగా ఏలూరు వీధులు గంగానమ్మను సాగానంపే ప్రక్రియలో వేలాదిమందితో కిటికీటలాడింది.ఇసుకపోస్తే రాలనంత గా మహిళలు పిల్లలు,పెద్ద ఎత్తున తరలివచ్చారు.గడిచిన 15 రోజులుగా జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ వచ్చిన పోలీసులు అదే స్థాయిలో సోమవారం అన్ని వీధుల్లోనూ భక్తజన ప్రవాహాన్ని సాఫీగా ముందుకు సాగేలా జాగ్రత్తలు తీసుకున్నారు.తూర్పు వీధి నుంచి ఒకవైపు దక్షిణపు వీధి

- తరువాయి 2లో..



## ఇంకా..దిప్పకాయలపాడు

# పొలాల్లోనే పెద్దపులి

- భవిష్యత్ చర్యలపై అటవీశాఖ అధికారుల తంత్రాలు



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** శనివారం రాత్రి కొయ్యల గూడెం మండలం దిప్పకాయలపాడు పొలాల్లో ప్రవేశించిన పెద్దపులి ఇప్పటికీ ఆ ప్రాంత మొక్కజొన్న తోటల పరిసర ప్రాంతంలో ఉన్న మందపాటి చెరువు మదగలో నక్కినట్లు సోమవారం సాయంత్రం అధికారులు గుర్తించారు. ఆదివారం సాయంత్రం డ్రోన్ కెమెరా ద్వారా పులి సంచారాన్ని అధికారులు గుర్తించినప్పటికీ, రాత్రి కావటంతో డ్రోన్‌పనులు నిలిపివేశారు.సోమవారం ఉదయం కూలీలు, రైతులు పొలాల్లోకి వెళ్ళినప్పుడు గత రాత్రి పులి తిరిగిన అడుగు

- తరువాయి 2లో..

# ఏలూరు జాతరలో జన సునామీ!

**మొదటిపేజి తరువాయి**

నుంచి ఇంకోవైపు పవర్ పేట,ఆదివారపు పేట లక్ష్మీవారపు పేట నుంచి గంగానమ్మ కొర్ల బండ్లు ఒక్కసారిగా ప్రారంభమయ్యే తూర్పు వీధి నుంచి ఆరంభమైన గంగానమ్మ వన్ టౌన్ ప్రాంతంలో పంతులు తిరిగాడుతున్నప్పుడు వీధులెన్ని కిటకిటలాడే ఎత్తున మహిళలు బారులు తీరి కొర్ల బండి లో ఆసీనులైన తూర్పు వీధి నుంచి చందన బ్రదర్ సెంటర్ కి వచ్చేసరికి గంటల సమయం పట్టింది వన్ టౌన్ మెయిన్ బజార్లో కొర్ల బండి ముందుకు సాగుతూండగా వందలాదిమంది ఎదురేగి గంగానమ్మ ను దర్శించుకోవడానికి ఒకానొక సమయంలో ఎగబడ్డారు. ఒకవైపు కళాకారుల బృందాలు పెద్ద ఎత్తున నృత్య భంగిమలతో భక్తులను ఆకర్షించాయి.ఒకదాని తర్వాత మరొకరు వేగంగా సాగిపోవాల్సిందిగా నిర్వాహకులు పదే పదే విజ్ఞప్తి చేయాల్సి వచ్చింది.భక్తులకు అసౌకర్యం కలగకుండా కొర్ల బండి అనుకున్న సమయానికి ముందుకు సాగేలా నిర్వాహకులు అన్నిచోట్ల జాగ్రత్తలు తీసుకున్నారు. అయినప్పటికీ నిర్వాహకులు అంచనాలకు భిన్నంగా ప్రతి వీధిలోను,కొర్లబండి సాగే మార్గాలు అన్నింటిలోనూ వేలాదిమంది భక్తులు వేచి ఉండటం,కొర్ల బండి దగ్గరకు చేరువేందుకు ప్రయత్నించటం తో అమ్మవారిని సాగనంపక్రియ ఆలస్యంగా సాగింది. తూర్పు వీధిలో పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారిని సాగినంపే క్రమంలో ముందుగా బారులు తీరారు.ఒకవైపు సమయం గడుస్తూ ఉన్న క్యూలైన్లు ముందుకు కదలకుండా మందగమనం లో ఉండటం తో పోలీసులు జోక్యం చేసుకొని చేసుకోవలసి వచ్చింది. ఏలూరు డి.ఎస్.పి శ్రవణ్ కుమార్ స్వయంగా క్యూ లైన్ లో ఉన్న మహిళలకు మజ్జిగ ప్యాకెట్లు అందించడం విశేషం. ఇంకోవైపు పవర్ పేట, లక్ష్మీవారపు పేట, ఆదివారపు పేట నుంచి గంగానమ్మ సాగ నంపే క్రమంలో వేషధారణలు ఒక్కసారిగా విధుల్లోకొచ్చారు. ఉదయం 10 గంటల నుంచి ఎక్కడికక్కడ స్థానికులు అన్ని వీధుల్లోనూ కిక్కిరిసి కనిపించారు. స్థానికంగా భక్తిశ్రద్ధలు పాటిస్తూ ప్రజలు క్రమశిక్షణగానే అన్నిచోట్ల జాతర ప్రక్రియలు పాలు పంచుకున్నారు. సోమవారం ఉదయం ఆరంభమైన అమ్మవారిని సాగనంపే తంతు రాత్రి పొద్దుపోయేంతవరకు కొనసాగుతూనే ఉంది ఈ లోపు ఏలూరులో జన సునామి వచ్చిందా అనే రీతిలో మెయిన్ బజార్,వన్ టౌన్,పాత బస్టాండ్,జ్యూట్ మిల్ సెంటర్, గడియారం సెంటర్ ఇలా ఒక ప్రాంతం ఏంటి అన్ని ప్రాంతాల్లోనూ జనమే జనం. మధ్యాహ్నం వేళ కాస్త పల్చబడినట్లు కనిపించిన సాయంత్రం సమయానికి జాతరలో పాల్గొనే భక్తుల సంఖ్య మూడింతలు పెరిగింది.దీంతో ఒకవైపు కొర్ల బండ్లు ముందుకు సాగుతూండగా వీటిని అనుసరించే వేలాది మందిని పూర్తిగా అదుపు చేసేందుకు నిర్వాహకులు పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేశారు.

**- వచ్చిన వారంతా అమ్మ వైపే -**

ఏలూరులో గంగానమ్మ జాతర తొలిదశ సాగనంపై క్రమంలో వేలాదిమంది వీధి ప్రాంతాల నుంచి కూడా తరలివచ్చారు. వచ్చిన వారు వచ్చినట్టు నేరుగా అమ్మవారిని బయలుదేరే ప్రాంతం నుంచి అంకం పూర్తయ్యే చివరి వరకు కొనసాగుతూనే ఉన్నారు. రాత్రి పొద్దుపోయిన తర్వాత కూడా ఒక్క మాటలో చెప్పాలంటే ఏలూరులో సగభాగం పూర్తిగా జనంతో నిండిపోయింది. ఊహలకు అందని విధంగా కొండ్ల బండి వెనుక జనం చేరుతూ వచ్చారు సాధారణంగా ఇంత ముందు జరిగింది జాతరలో సాయంత్రం పొద్దుపోయే నాటికి జనం కాస్త పలుచబడేవారు ఈసారి మాత్రం దీనికి భిన్నంగా అన్ని ప్రాంతాల్లోనూ భక్తజనం ఉప్పొంగింది. భక్తి పారవశ్యం తొంగి చూసింది గంగానమ్మ అంటూ వేలాది గొంతుకులు నినదించాయి.

**- ఎమ్మెల్యే చంటి,ఎస్పీ కిషోర్ స్వీయ పర్యవేక్షణ -** గంగానమును సాధనంపై గంగానమును గంగా నమ్మను సాగనంపే క్రమములు ఎప్పటికప్పుడు జాతర జరుగుతున్న తీర్ణం ఎమ్మెల్యే బడేటి చంటి జిల్లా ఎస్పీ కిషోర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. డ్రోన్ల సాయంతో ఎక్కడెక్కడ కొర్ల బండి నెమ్మదిగా సాగుతుంది, ఆయా ప్రాంతాల్లో భక్తి జనం ఏ స్థాయిలో ఉన్నది తెలుసుకునేందుకు పోలీసులు డ్రోన్లు ఎగరవేశారు. ఫలితంగా ఐదు ప్రాంతాల్లో ప్రతిక్షణంజరుగుతున్న తంతు తెలుసుకునేందుకు ఉపయోగపడింది.ఎమ్మెల్యేచంటి సైతం నిర్వాహకులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వచ్చారు.ఏ ప్రాంతాల్లో గంగానమ్మ కొర్ల బండి సాగే తీరు,తీసుకోవలసిన జాగ్రత్తలు పై ఎమ్మెల్యే సూచనలు జారీ చేశారు.జాతరలో పాల్గొన్న అనేకమంది ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇతర ప్రాంతాలకు బస్సులు రైళ్లలో వెనక్కి వెళుతూనే వచ్చారు. ఈ కారణంగా రైళ్లు బస్సులు కిక్కరిసాయి.

# జిల్లా ప్రగతిపథంలో ఉంచేందుకు పునరంకితమవ్వాలి

**మొదటిపేజి తరువాయి**

యూనిట్లు మంజూరు చేశామన్నారు. గోకులం పథకంలో 752షెల్టర్లు నిర్మిస్తున్నాము. తమ్మిలేరుపై బలివే గ్రామం వద్ద18.30కోట్ల రూపాయలతో చెక్ డాం-కం డబుల్ లైన్ బ్రిడ్జ్ నిర్మించామన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌లో కుడి ప్రధాన కాలువ పనులు 92.79 శాతం పూర్తి అయ్యాయన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 446 టిఎంసిల గోదావరి జలాలనుకృష్ణానదికి మళ్ళించామన్నారు.పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ప్యాకేజి త్వరితగతినఅందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ఆదిశగాచర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 258 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టామన్నారు. మెగా 22ఏభూ సమస్యలపరిష్కారవేదిక నిర్వహించి ఇంతవరకు 1399 కేసులు పరిష్కరించి 219. 56 ఎకరాల భూములను 22ఏజాబితానుండి తొలగించామన్నారు.మీ భూమి-మీహక్కు కార్యక్రమం ద్వారా సవరించిన భూమి వివరాలతో క్యూ ఆర్ చోడ్, రాజముద్రతతో జిల్లాలోని 77వ్ వేల 500 మంది రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశామన్నారు.జిల్లాలోని 83 వేల 233 మంది నిరుపేదలకు 1516 కోట్ల రూపాయలతో గృహాలు మంజూరు చేశామని, వీటిలో45వేల737గృహాలు పూర్తిచేశామన్నారు. గిరిజన గ్రామాలలో అమలుచేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు గాను కేంద్ర ప్రభుత్వం నుండి “థర్టీ ఆబగా జనాభాగీదారి అభియాన్” అవార్డును సాధించామన్నారు.పార్లమెంట్‌నియోజకవర్గ అభివృద్ధి నిధులు 7.94కోట్ల రూపాయలతో 81 పనులు చేపడుతున్నామన్నారు. జిల్లాలో మావోయిస్టుల కదలికలపై గట్టి నిఘా ఉంచి 15 మంది మావోయిస్టుల అరెస్ట్ చేశామని, డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నఅంతర్జాతీయనేరస్తులను పట్టుకున్నామన్నారు .దీనితో ఏలూరు జిల్లా పోలీసులకు దేశంలోనేగుర్తింపువచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.ప్రతాప్ శివ కిషోర్,జాయింట్ కలెక్టర్డా.ఎం.జె. అభిషేక్ గౌడ,జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ గాయత్రి,సెట్ వెల్ సిఇఓ కె. ప్రభాకర రావు,డిఎస్ డివో అజీజ్, వివిధ శాఖల అధికారులు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంతృప్త స్థాయిలో అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాలు

**మొదటిపేజి తరువాయి**

ఆవిర్భవించడం వల్లే భారత ప్రజలందరూ సంపూర్ణస్వేచ్ఛ, సమానత్వం, లౌకికత్వం, న్యాయాలను పూర్తిస్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జిల్లాలో సంతృప్తి స్థాయిలోఅమలుచేయడం జరుగుతోందన్నారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధినిపేర్కొంటూ వ్యవసాయ రంగంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 1.03 లక్షల మంది రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ఉద్యాన రంగం 19,199 హెక్టార్లలో విస్తరించి సుమారు 3,86,057 మెట్రిక్ టన్నుల దిగుబడితో అద్భుతమైన పురోగతి సాధిస్తుందన్నారు.జిల్లాలో 1.32 లక్షల విస్తీర్ణంలో చేపల, రొయ్యలు సాగు జరుగుతోందని, దీనిపై 24,677 మంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు.

ఆక్వా సాగును క్రమబద్ధీకరించడానికి అప్సడ చట్టం కింద ఇప్పటి వరకు 63,995 ఎకరాలు నమోదు చేసామన్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాలలో మన జిల్లా రాష్ట్రంలోని 2వ ర్యాంకు,విద్యా పనితీరులో 5ర్యాంకును సాధించి ఆదర్శంగా నిలిచిందన్నారు.జిల్లాలో ఏడు ఐసిడిఎస్ ప్రాజెక్టులు పరిధిలో 1,626 అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ సుమారు 51,000 మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద జనవరి నెలలో 2.17 లక్షల మందికి 94 కోట్ల రూపాయల పింఛన్లు అందజేశామన్నారు.జిల్లాలో 353 కోట్ల రూపాయలతో 412 కిలోమీటర్ల మీటర్ల రోడ్ల అభివృద్ధి, విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇప్పటివరకు 83.95 శాతం గ్రామీణ గృహాలకు తాగునీటి కుళాయి కనెక్షన్లు అందించామన్నారు. జిల్లాలో 2025-26 సంవత్సరాలలో 124.66 కోట్ల రూపాయలతో 2,828 ఎంఎస్ఎంఈ పరిశ్రమలు నెలకొల్పడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. మీ భూమి - మీ హక్కులో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 47 గ్రామాలలో రీ సర్వే పూర్తయింది అన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో రైతులకు రాజముద్రలతో కూడిన 56 వేల పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించడం జరిగిందన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టరు,జిల్లా అధికారులు,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షణకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్న జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం తమ సహాయ సహకారాలను అందిస్తున్న ప్రజాప్రతినిధులు, బ్యాంకర్లు, స్వచ్ఛంద సంస్థలు,మీడియా ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు,కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంకా..దిప్పకాయలపాడు పొలాల్లోనే పెద్దపులి

**మొదటిపేజి తరువాయి**

జాడలు, శనివారం రాత్రి వేటాడి చంపిన జంతువుల కళేబరాలను తింటూ, వాటిని ఈడ్చుకువెళ్ళిన జాడలు కనిపించడంతో వారంతా పారిపోయి గ్రామంలోకి వచ్చారు. దీంతో అటవీశాఖ సిబ్బంది, సబ్-డిఎఫ్ఓ వెంకట సుబ్బయ్య పర్యవేక్షణలో బృందాలుగా ఏర్పడి పులి ఉన్న ప్రాంతంలో మాటు వేశారు. సోమవారం సాయంత్రం 3 గంటల తరువాత పెద్దపులి దాక్కున మొక్కజొన్న తోటల్లోంచి బయటకు వచ్చి భీముని చెరువు కాలువ దాటి, సమీపంలో ఉన్న మందపాటి చెరువు మదగలో ఉన్నట్లు గుర్తించగా, పొలాల్లో ఉన్న వారందరినీ గ్రామల్లోకి పంపివేశారు అధికారులు.ఈ రాత్రికి ఆ పెద్ద పులి ప్రయాణం ఎటువైపు వెళుతుందో నని అధికారులు గమనిస్తున్నారు. ఈ విషయమై సబ్-డిఎఫ్ఓ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ, పులికి ఏ ఇబ్బంది కలుగకుండా బంధించడానికి ప్రయత్నిస్తున్నామని, బోన్లు సిద్ధంగా ఉంచామని చెప్పారు. పులిని పట్టుకునే విషయంలో ఎదరవుతున్న సాంకేతిక, అధికారిక సమస్యల వల్ల ఏమీచేయలేక అధికారులు మల్లుగుల్లాలు పడుతున్నారు. పులి జాతీయ జంతువు కావటంతో దానిని నిర్బంధించే విషయంలో కేంద్ర అటవీ శాఖ, వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం పులికి ఏవిధమైన ఇబ్బంది కలుగకుండా బంధించవలసి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. పులిని బంధించే విషయంలో రాష్ట్ర స్థాయి అటవీ శాఖ అధికారులు కూడా కేంద్ర ప్రభుత్వ చట్టాల ప్రకారం ఏ విధమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితిలో అధికారులు ఏ విధంగా పులిని బంధిస్తారో అన్న సమస్య ఎదురవుతుంది. మరోవైపు ప్రస్తుతం పెద్ద పులి ఉన్న ప్రదేశానికి చుట్టూ 3 కిలో మీటర్ల పరిధిలో 5 మైదాన ప్రాంత గిరిజన గ్రామాలు, 4 మైదాన ప్రాంత గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం పులి ఉన్న ప్రాంతంలో మొక్కజొన్న, పొగాకు, పామాయిల్ తోటలు ఉన్నాయి. వీటిలో నిత్యం వందలాది మంది కూలీలు పనిచేస్తూ, పంట ఫలసాయాన్ని సేకరించవలసి ఉంటుంది. ఈ ప్రాంతంలో పులి మాటు వేయడం వల్ల కూలీలు కానీ, రైతులు కానీ పొలాల్లోకి వెళ్ళి పంటను సేకరించలేకపోతున్నారు. 2024 సం.రం.లో ఈ మెట్ట ప్రాంతంలో చిరుతపులి సంచరించినప్పుడు అటవీ శాఖ అధికారులతో పాటు, రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తమై అన్ని మండల గ్రామాల్లోనూ మైకుల ద్వారా ప్రజలను హెచ్చరించి, తక్షణ చర్యలు తీసుకున్నారు. కానీ ప్రస్తుతం గత 3 రోజులుగా గ్రామాల సమీపంలోని పంటపొలాల్లో మాటు వేసి ఉన్నప్పటికీ, రెవెన్యూ, పోలీసు అధికారులు కనీసం స్పందించకపోవడంతో పలు విమర్శలకు దారి తీస్తుంది.

# రథోత్సవాన్ని ప్రారంభించిన మంత్రి పార్థసారధి

**మొదటిపేజి తరువాయి**

నమః’ అన్ననామ స్మరణతో క్షేత్రమంతా పులకించిపోయింది.

**పట్టువస్త్రాల సమర్పణ - క్షీరాభిషేక వైభవం -**స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన ‘క్షీరాబి. షేకం’తో వేడుకలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రిస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులలో భరోసా నింపింది. చిన్నారులకు,వృద్ధులకు పాలు,మంచి నీరు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్నారు.ట్రాఫిక్ మళ్లింపుపై తీసుకున్న నిర్ణయాలు రద్దీని క్రమబ ద్ధీకరించడంలో కీలక పాత్ర పోషించాయి. అడుగడుగునా చలువ పందిళ్లు,నిరంతర నీటి సరఫరా, మెడికల్ క్యాంపుల ఏర్పాటుపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ముందెన్నడూ లేని విధంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యత దక్కిందని, అరగంటలోనే దర్శనం పూర్తయిందని, పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. లైన్లలో రద్దీ కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ, ఎక్కడా తొక్కిసలాట జరగకుండా పోలీసులు అదుపుచేశారు. ఈ సందర్భంగా మంత్రి సారథి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారికి ప్రార్థించానన్నారు స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు.

# మనువాదుల దాడి నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి



– సిపిఐ నేతలు దేగ ప్రభాకర్,మన్నవ కృష్ణ చైతన్య

**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వేడుకలు ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్ నందు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ ఆవిష్కరించగా జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా దేగా ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని ఆమోదించుకుని 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77 వ సంవత్సరంలో ప్రవేశించిన సందర్భంగా పల్లె నుంచి ఢిల్లీ వరకు ఘనంగా గణతంత్ర వేడుకలు జరుగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్‌గా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సుమారు 65 దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, వాటిలోని మంచిని సేకరించి ప్రపంచంలోనే చేతితో వ్రాసిన అతిపెద్ద రాజ్యాంగంగా రూపొందించారని కొనియాడారు.జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచన కమిటీ చైర్మన్‌గా భారత దేశ రాజ్యాంగ రచన జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్,కార్యవర్గ సభ్యురాలు గొర్లి స్వాతి, మావూరి విజయ,శాయన అభిలాష్ కుమార్,కొండేటి బేబీ,ఏరియా కౌన్సిల్ సభ్యులు బళ్ల కనక దుర్గారావు,బాలిన కృష్ణ ప్రసాద్,ఎం.ఏ.హకీమ్,ఆటోనగర్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వర రావు, షేక్ జుల్ఫీ,ఆల్ ట్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉప్పులూరి కేశవరావు,మోరు అమర్నాథ్, శ్రీదేవి,గుంజే రామాంజనేయులు,ఎర్ర వెంకటేశ్వరరావు,కనకం జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాలుక పై వాతలు పెట్టాలి : మాజీ మంత్రి పేర్ని నాని



**చాట్రాయి, మేజర్ న్యూస్,** తిరుపతి లడ్డు ప్రసాదం పై అసత్య ప్రచారం చేసిన నారా చంద్రబాబు నాయుడు నాలుక పై వాతలు పెట్టాలంటూ మాజీ మంత్రి పేర్ని నాని ఘాటుగా విమర్శించారు. ఆదివారం సాయంత్రం మండలంలోని చిన్నంపేటలో వైఎస్ఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన భారీ సమావేశంలో ముఖ్యమంత్రిగా జగన్ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజల దృష్టి మరల్చటం కోసం కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి లడ్డూలో ఆవు కొవ్వు, పంది కొవ్వు, చాప కొవ్వు కలిపారని ప్రచారం చేశారన్నారు. సుప్రీంకోర్టు అటువంటిదేమీ లేదని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆనాడు అసత్య ప్రచారం చేసిన చంద్రబాబు నాయుడు నాలుక పై వాతలు పెట్టడంతో పాటు, తిరుపతిలో పొర్లు దండాలు చేస్తే గాని పాపం పోతుందన్నారు. నాడు దుర్గమ్మ గుడి మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాల మెట్లు కడిగి సంప్రోక్షణ చేయాలన్నారు. చంద్రబాబుకు వత్తాసు పలికిన జనసేన బిజెపి నాయకుల తీరుతెన్నులను సైతం తప్పు పట్టారు.

## వేలేరుపాడు ఎస్ఐకు ప్రశంసా పత్రం



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా వేలేరుపాడు యస్ఐ పి నవీన్ కుమార్ ఉత్తమ సేవలకు గాను ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి,జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ చేతుల మీదుగా సోమవారం ప్రశాంస పత్రాన్ని అందుకున్నారు. తమ విధులలో అంకితభావంతో పనిచేస్తూ, అన్ని వర్గాల ప్రజలతో మమేకమై శాంతి భద్రతలు పర్యవేక్షణలో భాగంగా పల్లె నిద్ర చేపట్టి అందరి మన్ననలు పొందారు.ఈ సందర్భంగా ఎస్ఐకు పలువురు రాజకీయ నాయకులు, సహచర ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ,ప్రవేటు, రాజకీయ కార్యాలయాలలో మువ్వన్నెల జెండాలను ఎగురవేసి తమ దేశ భక్తిని చాటారు.

# అమరుల త్యాగాలు మరువద్దు





– స్వర్ణాంధ్ర గణతంత్ర వేడుకల్లో విప్ నాయకర్

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** దేశస్వాతంత్రం కోసం, సాధించుకున్న స్వతంత్ర దేశాన్ని ప్రణాళిక అబద్ధంగా అభివృద్ధి చేసుకోవడం కోసం చేసిన త్యాగాలు యువత మరువకూడదని రాష్ట్ర ప్రభుత్వవిప్ బొమ్మిడి నాయకర్ అన్నారు.77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి విముక్తి కల్పించేందుకు వేలాది మంది ప్రాణాలు అర్పించారని, 1947 ఆగస్టులో స్వాతంత్ర దినోత్సవం ప్రకటించినప్పటికీ 1950 జనవరి 26న ఈ దేశానికి పూర్తి స్వాతంత్రం లభించిందన్నారు. ఆనాటి నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించబడిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. యువతరం నాయకుల త్యాగాలను ఎప్పటికీ మరువకుండా కుల మతాలు లేని వైసమ్యాలు లేని భారతదేశ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని నాయకర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్. సి.సి. విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. కళాశాల చైర్మన్ కొండవీటి వెంకట సత్యనారాయణ, కోశాధికారి కె వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ఇతర మేనేజ్మెంట్ సభ్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు , హెచ్.ఓ.డి. లు , టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక వై యన్ కళాశాల, సబ్ కలెక్టర్ కార్యాలయం, తాసిల్దార్, సబ్ జైల్, మున్సిపల్, ఎంపీడీవో తదితర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి పతాకావిష్కరణలు చేశారు.

## జంగారెడ్డిగూడెంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పలు ప్రభుత్వ,వివిధ రాజకీయ పార్టీలు,సేవా సంస్థలు,విద్యాసంస్థల వద్ద పతాక ఆవిష్కరణలు నిర్వహించారు. పట్టణ టిడిపి కార్యాలయం వద్ద అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకా ఈశ్వరయ్య,సిపిఐ కార్యాలయం వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు జంపాన వెంకటరమణ రాజు ఆవిష్కరించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు తాటికొండ సుధాకర్ పతాకావిష్కరించారు. కోర్టు ప్రాంగణం వద్ద సివిల్ జడ్జ్ సిహెచ్ కిషోర్ కుమార్ పతాకం విష్కరించారు.శాఖ గ్రంథాలయం వద్ద గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ కొప్పాక శ్రీనివాసరావు,ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏవో చుక్క గోపాలకృష్ణ పాత కావిష్కరణలు చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, సొసైటీల వద్ద పాతకావిష్కరణలు ఘనంగా జరిగాయి.

## భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత దేశం

– మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ బత్తిన లక్ష్మీ సమక్షంలో కమీషనర్ కె.వెంకట రమణ జాతీయ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రయాణం, రాజ్యాంగ విలువలు,పౌరుల బాధ్యతలను గుర్తుచేస్తూ మన భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం అని కావున అందరూ కలిసికట్టుగా మన దేశాభివృద్ధికి కృషి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రం లో కౌన్సిల్ సభ్యులు సర్వశ్రీ చిటికెల అచ్యుత రామయ్య గారు, అయినాల రమణ మూర్తి, వలవల తాతాజీ, లోకావరపు వెంకటేశ్వరావు, కాసర తులసి,కంచర్ల గీత కుమారి,కొ–ఆప్షన్ సభ్యులు వెంపా ఐజాక్ నాయకులు శ్రీ బత్తిన చిన్న,షేక్ ముస్తాఫా మున్సిపల్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరులోని జిల్లా సమాచార పౌర సంబంధాధికారి కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.డివిజినల్ పౌర సంబంధాధికారి సిహెచ్. కనకదుర్గ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కార్యాలయ సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో డివిజినల్, ఏ.వి.సూపెర్వైజర్ సిహెచ్. శ్రీనివాస్ నెహ్రూ, డి.శౌరీప్రసాద్, టి.బాబురావు, పి.సాగర్, ఎస్.గంగాధం రావు,శారద, రత్నం, రేష్మ, సంధ్య, రామారావు, మల్లిబాబు, ప్రభృతులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు





**– జాతీయ జెండాను ఎగురవేసిన జేసి టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం,మేజర్‌న్యూస్** :జిల్లాకలెక్టరేట్ ప్రాంగణంలోసోమవారం గణతంత్ర దినోత్సవవేడుకలు ఘనంగానిర్వహించడంజరిగింది. కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జాతిపిత మహాత్మగాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి జాయింట్ కలెక్టర్ ఘనంగానివాళులర్పించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీరించి,జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది నాయకులు త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛాయుత జీవనాన్ని కొనసాగిస్తున్నామన్నారు.భారతదేశం ప్రపంచంలో 4వ ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. టెక్నాలజీపరంగా ఏఐ, క్వాంటం టెక్నాలజీలో భారతదేశం ముందుకుసాగుతోందిఅన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి,డిపిఆర్ఓ తలుపుల నాగేశ్వరరావు, డ్వామాపిడి డాక్టర్ కేసిహెచ్ అప్పారావు,జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ,జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి,జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ సహాయ సంచాలకులు కంటిపూడి శ్రీనివాస రావు, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరరావు,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలను కాపాడాలి

**– ఎమ్మెల్యేలు బడేటి చంటి,చింతమనేని ప్రభాకర్**





**ఏలూరు,మేజర్ న్యూస్ :** దేశ రాజ్యాంగ విలువలను మరింత ఇనుమడింపచేసే విధంగా పౌరులంతా నడుచుకోవాలని, అప్పుడే సుస్థిరత, సౌభ్రాతృత్వం సాకారమై,,, అందరూ ఆశించిన విధంగా అభివృద్ధి చెందిన దేశంగా ఉజ్వల భారత్ వెలుగొందుతుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి అభిప్రాయపడ్డారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌తో పాటూ ఇతర ప్రముఖులందరి ఆశయాల సాధనకు ప్రజలు సమిష్టిగా ముందుకెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరులోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.తొలుత టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి చంటి జాతీయ పతాకావిష్కరణ చేశారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు. కార్యక్రమం లో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ బోర్డు కమిటీ మెంబర్ లంకపల్లి మాణిక్యాలరావు, శనివారం పేట సొసైటీ బ్యాంక్ చైర్మన్ కోనేరు వంశీ,టిడిపి నగర ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు, వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**– రాజ్యాంగ విలువలు కాపాడాలని ప్రిన్సిపల్ గిరిబాబు పిలుపు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉదయం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు జెండా ఆవిష్కరణ చేసి,విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రభుత్వ పరిపాలనకు మార్గ నిర్దేశనమైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు మనందరికీ పర్వదినం అన్నారు. ఆ స్ఫూర్తితో రాజ్యాంగ విలువలను కాపాడుతూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు దేశాభివృద్ధికి దోహదం చేయాలని అన్నారు.కార్యక్రమాన్ని రాజనీతి శాస్త్ర విభాగాధిపతి టి వెంకట దుర్గాప్రసాద్ సమన్వయం చేశారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న శకటాల ప్రదర్శనలు








**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం పెరేడ్ గ్రౌండులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన అభివృద్ధి కార్యక్రమాల శకటాలు ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ , మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ, పౌరసరఫరాల శాఖ, అగ్నిమాపక శాఖ ప్రదర్శనలను వేదికపై నుండి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి,జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి,రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు తిలకించారు.

శాఖల అభివృద్ధిని సూచిస్తూ రూపొందించిన శకటాల ప్రదర్శనలో విద్యాశాఖకు ప్రథమ, పౌరసరఫరాల శాఖకు ద్వితీయ,వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖకు తృతీయ స్థానాలకు ఎంపిక చేయడం జరిగింది. సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేకంగా అభినందించారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ దేశాన్ని ముందుకు నడిపించే మార్గదర్శకం మన భారత రాజ్యాంగమని అన్నారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, న్యాయం విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలిపారు. గ్రామ స్థాయి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, బండారు అనిల్ కుమార్, గుడపాటి అరుణ్ కుమార్, తోట బాలు, చామన శేఖర్, నారగాని నరేంద్ర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న పోలీసుల గౌరవ వందనం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లాలో స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం పోలీసు శాఖకు చెందిన 8 విభాగాల కంటింజెంట్ లు కార్యక్రమ ముఖ్యఅతిథి,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కు పరేడ్ కమాండర్ ఆర్మడ్ రిజర్వు పోలీస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జి.ఎస్.పి.పవన్ కుమార్ సారథ్యంలో గౌరవ వందనం అందించారు. ముందుగా ఆర్మడ్ రిజర్వు కంటింజెంట్ విభాగంలో ప్లాటూన్ కమాండర్ బి.నరేంద్ర కుమార్,యూ.హరిబాబు,టి.ఎన్ .ఎస్. ప్రసాద్, సిహెచ్. సుబ్బారావు సారథ్యంలో 2వ ఆర్మడ్ పోలీస్ బృందం,సివిల్ పోలీస్ కంటింజెంట్ (మెన్) విభాగంలో ప్లాటూన్ కమాండర్ కె. శారదా సతీష్, కె.చలపతి ఆధ్వర్యంలో సివిల్ పోలీస్ బృందం, సివిల్ పోలీస్ కంటింజెంట్ (వుమెన్) విభాగంలో ప్లాటూన్ కమాండర్ ఎస్. వల్లి పద్మ, ఎం. వరలక్ష్మి ఆద్వర్యంలోని సివిల్ పోలీస్ బృందం,హోమ్ గార్డ్స్ కంటింజెంట్విభాగంలో ప్లాటూన్ కమాండర్ వి.ఎస్. నారాయణ, డి.కనక రాజు ఆద్వర్యంలోని హోమ్ గార్డ్స్ బృందం,19 ఆంధ్ర బెటాలియన్ ఎన్ సి.సి.గర్ల్స్ కంటింజెంట్ విభాగంలో డి.విష్ణుప్రిమ,జె.రమ్యశ్రీఆధ్వర్యంలోఎన్ సి.సి.గర్ల్స్ కంటింజెంట్19ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సి.సి.బాయ్స్ కంటింజెంట్ విభాగంలో జి.సుదీర్,కె.జగదీశ్ ఆధ్వర్యంలో ఎన్‌సి.సి.బాయ్స్ కంటింజెంట్ బృందం,బ్యాండ్ కంటింజెంట్ విభాగంలో బ్యాండ్ మాస్టర్ సిహెచ్.విల్సన్ ఆధ్వర్యంలో బ్యాండ్ కంటింజెంట్ బృందం గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా ఆర్మడ్ రిజర్వు పోలీస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జి.ఎస్.పి.పవన్ కుమార్ కు కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ కె.పి.ఎస్.కిషోర్ మెమెంటో అందజేశారు.

# ముదినేపల్లిలో మువ్వన్నెల జెండా రెపరెపలు



**ముదినేపల్లి, మేజర్‌న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల జెండా ముదినేపల్లి మండలంలో రెపరెపలాడింది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ,రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఎండి లతీఫ్ ఫాషా , సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సిహెచ్ రజిత , ముదినేపల్లి గ్రామ సచివాలయంలో కార్యదర్శి జి రమేష్, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, కళాశాలలో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆకట్టుకున్న వివిధ శాఖల స్టాల్స్ ప్రదర్శన





**భీమవరం,మేజర్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ పేరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన వివిధ శాఖల స్టాల్స్ ను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి,జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు.జిల్లాలో ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతి, అమలు చేస్తున్న పథకాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ శాఖ, మత్స్య శాఖ,విద్యా శాఖ - సమగ్ర శిక్ష, వ్యవసాయ శాఖ, మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,యూనియన్ బ్యాంకు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా),ప్రజా రవాణా,అటవీ గృహ నిర్మాణ శాఖలు స్టాల్స్ని ఏర్పాటు చేశారు.జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి,జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి,జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ప్రతి స్టాల్సులో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి,స్టాల్స్లో ఏర్పాటుచేసిన ప్రతి వస్తువును పరిశీలించి వివరాలను స్టాల్స్ ఏర్పాటుచేసిన అధికారులను,సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

స్టాల్స్ ప్రదర్శనలో వ్యవసాయ శాఖ ప్రథమ, మత్స్య శాఖ ద్వితీయ,మెప్మా, లీడ్ బ్యాంకు తృతీయ స్థానాలకు ఎంపిక చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆ శాఖల జిల్లా అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## కలెక్టరేట్ లో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

### - జాతీయ జెండా ఆవిష్కరించిన జేసి డా.ఎం.జె.అభిషేక్ గౌడ




**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి, డా. బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశసమగ్రతా, సమైఖ్యతలకు కృషి చేయాలన్నారు.

భారత స్వాతంత్రం కోసం పోరాడిన భారత స్వాతంత్ర సమరయోధుల పోరాటాన్ని మరియు కృషిని,దేశ కీర్తిని గుర్తు చేసుకునే రోజు అని జేసీ పేర్కొన్నారు.డా. బి.ఆర్. అంభేద్కర్ నేతృత్వంలో రచించిన మన దేశ రాజ్యాంగం ప్రపంచంలో ఎంతో విశిష్టత కలిగివుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,ఆర్డివో అచ్యుత అంబరీష్, బి.సి. కార్పొరేషన్ ఇడి ఎన్.పుష్పలత, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఆర్.వి.నాగరాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవికీదేవి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య,కలెక్టరేట్ వివిధ విభాగాల సూపెరింటెండెంట్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## తేర ప్రసాద్ మాస్టార్కు జిల్లా కలెక్టర్చే ప్రశంసా పత్రం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ పేరెడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి నుండి ఏలూరు రూరల్ మానూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేర.ప్రసాద్ ప్రశంసా పత్రం అందుకున్నారు.

విద్య,సమాజ సేవకు ఆయన చేసిన కృషికి అభినందిస్తూ సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్,విద్యాశాఖ అధికారిణి పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల సూర్య విలేకరి అంజిబాబు ఆత్మహత్య





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్ :** ద్వారకాతిరుమల మండలం లింగయ్య చెరువు గట్టుపై సూర్య దిన పత్రిక విలేకరి బాలిన వెంకటెశ్వరరావు (అంజిబాబు) ఆత్మహత్య చేసుకున్న విషాధ ఘటన సోమవానం వేకువజామున జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ద్వారకాతిరుమలకు చెందిన బాలిన అంజిబాబు స్థానిక సొసైటీ పెట్రోల్ బంక్లో ఉద్యోగిగా కూడా పని చేస్తున్నాడు. అర్ధరాత్రి ఇంట్లోంచి బయటకు వచ్చి లింగయ్య చెరువుగట్టు వద్ద ఉన్న షెడ్డు వద్దకు వెళ్లాడు అక్కడ షెడ్డు దూలానికి ఓ తాడును వేలాడదీసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు షెడ్డు వద్దకు వెళ్లి అంజిబాబు మృతదేహాన్ని క్రిందకి నుంచి పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంజిబాబు మృతిపై అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ తెలిపారు.ఈ సమాచారంతో సూర్య బ్యూరో ఇన్చార్జి కె.బాలశౌరి,సూర్య జిల్లా మేనేజర్ పసుమర్తి రాము,అంజిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంజిబాబు మృతదేహానికి పుష్పాంజలి ఘటించారు.

## వాడ వాడలా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు




**టి.నరసాపురం, మేజర్ న్యూస్:** టి.నరసాపురం మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వీర భద్రవరం గ్రామంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ టి సాయి బాబా, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడీఓ జి మణి కుమారి, పోలీసు స్టేషన్ లో ఎస్ ఐ ఎం జయబాబు, టీ నర్సాపురం సహకార సంఘంలో చైర్ పర్సన్ జోనుబోయిన సోంబాబు, అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు , జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలమే నేడు మనము స్వేచ్ఛాయుత జీవితాన్ని గడుపుతున్నాము అన్నారు. అమర వీరుల త్యాగాలను స్మరించుకోవలసిన బాధ్యత మనందరిపైన వుంది అన్నారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో టిడిపి తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ,అద్దంకి జగ్గారావు,పెద్దిన సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## జవహర్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** మాజీ మంత్రి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్.జవహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. సోమవారం కొవ్వూరులోని జవహర్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే బాలరాజు కే.ఎస్.జవహర్ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం కూటమి నాయకులు దుగ్గిన శ్రీనివాస్,మన్నిడి సాయిబాబా, శివకుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాలరాజు జన్మదిన వేడుకలు

### - నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని కామయ్యపాలెం వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు నాయకులు పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.తెల్లం బాలరాజు నియోజకవర్గ ప్రజల గుండెల్లో మకుటం లేని మహారాజు అని వారు కొనియాడారు. అన్నా అంటే నేనున్నా అని పలికే నిస్వార్ధ పరుడు మా అన్న ఏజెన్సీ యంగ్ టైగర్ తెల్లం బాల రాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జీలుగుమిల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్ ఆధ్వర్యంలో కామయ్యపాలెం సర్పంచ్ బోడిక భోగేశ్వరావు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు చే బాలరాజుకి జన్మదినం పురస్కరించుకొని పేద కుటుంబాలకు బియ్యం కూరగాయలు నూనె పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వికలాంగులకు రొట్టెలను పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో పార్టీ వైస్ ప్రెసిడెంట్ దొడ్డకుల జగదీష్, భాస్కర్, దొడ్డకుల నాగేశ్వరరావు, సాయి,రామకృష్ణ, విషు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కీలక అభివృద్ధి శాఖలలో ఇంజనీర్ల కొరత



**- పనుల్లో నాణ్యత ఆశించగలమా ?**

**- 2018 నుంచి ఇంజనీర్ల నియామకాలు లేని స్థితి !**

**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్** పోలవరం నియోజకవర్గంలోని మండలాల్లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా,ఆర్ అండ్ బి శాఖలకు చెందిన సబ్-డివిజన్ కార్యాలయాల్లో మండల స్థాయి ఇంజనీర్ల కొరత వేధిస్తుంది. 2018 నుంచి ఇంజనీర్ల నియామకాలు లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమంటున్నారు. పంచాయతీరాజ్,గ్రామీణ నీటి సరఫరా సబ్-డివిజన్ కార్యాలయాలు కొయ్యలగూడెం కేంద్రంగా పనిచేస్తున్నాయి.ఆర్ అండ్ బి సబ్-డివిజన్ కార్యాలయం జంగారెడ్డిగూడెంలో ఉంది. ఈ సబ్ డివిజన్ కార్యాలయాల పరిధిలోని 7 మండలాలు ఉన్నాయి. ప్రతీ శాఖలోనూ మండలానికి ఒకరి వంతున అసిస్టెంటు ఇంజనీర్లు ఉంటారు.అయితే,కొన్నేళ్ళుగా ఈ కార్యాలయాల్లో ఇద్దరు,ముగ్గరు మాత్రమే అసిస్టెంట్ ఇంజనీర్లు ఉన్నారు. వారికి ఇతర మండలాల ఇన్-చార్జి బాధ్యతలను ఉన్నతాధికారులు అప్పగించారు.ఇక్కడ పంచాయతీరాజ్ సబ్-డివిజన్ కార్యాలయాల పరిధిలో పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు మండలాలు ఉన్నాయి.ఈ 6 మండలాలకు కలిపి ముగ్గరు ఏ.ఈ.లు మాత్రమే ప్రస్తుతం ఉన్నారు. వారికి ఒక్కొక్కరికి 2 నుంచి 3 మండలాలు వంతున ఇన్-చార్జి బాధ్యతలు అప్పగించి, పనులు చేయిస్తున్నారు.ఈ ఏడాది లోగా ఇక్కడ పనిచేసే ముగ్గురు ఏ.ఈ.లలో ఇద్దరు పదవీ విరమణ చేయనున్నారు.సబ్-డివిజన్ లోని 6 మండలాలకు ఒక్కరే ఏ.ఈ. ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సబ్-డివిజన్ అధికారి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోస్టు కూడా గత 6 నెలలుగా పూర్తి స్థాయి అధికారి లేరు. ప్రస్తుతం గోపాలపురం సబ్-డివిజన్ డిఈఈ ఇక్కడ ఇన్-చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇక కీలకమైన గ్రామీణ నీటి సరఫరా శాఖ సబ్-డివిజన్ కార్యాలయ పరిధిలో నియోజకవర్గంలోని 7 మండలాలు ఉన్నాయి. ఈ కార్యాలయం డీఈఈ, స్థానిక మండల ఏఈలు గత నెలలో అవినీతి నిరోధక శాఖ అధికారుల దాడిలో పట్టుబడి సస్పెండ్ అయ్యారు. ఖాళీగా ఉన్న డీఈఈ పోస్టులో తాడేపల్లిగూడెం నుండి ఒక ఏఈని పూర్తి అదనపు బాధ్యతలతో ఇక్కడ డీఈగా నియమించారు. ఇక ఖాళీగా ఉన్న ఏఈ పోస్టులో వేలేరుపాడు మండల ఏ.ఈ.ని ఇక్కడ ఇన్-చార్జిగా నియమించారు. ఆయనకు వేలేరుపాడు మండలంతో పాటు టి.నరసాపురం మండలానికి కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా కొయ్యలగూడెం మండలం కూడా ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ ఇన్-చార్జిగా నియమించిన ఏఈ ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు.ఈ శాఖలో పోలవరం మండల ఏఈకి బుట్టాయగూడెం మండల బాధ్యతలు అప్పగించారు. జీలుగుమిల్లి, కుక్కునూరు మండలాలకు విడివిడిగా ఏఈలు ఉన్నారు. మొత్తం ఈ శాఖలు 7గురు ఏ.ఈలు ఉండవలసి ఉండగా, 4గురే పనిచేస్తున్నారు. మరో కీలకమైన ఆర్ అండ్ బి శాఖ సబ్-డివిజన్ కార్యాలయం జంగారెడ్డిగూడెంలో ఉంది.

ఈ సబ్-డివిజన్ పరిధిలో పోలవరం నియోజకవర్గంలోని 7 మండలాలతో పాటు అదనంగా జంగారెడ్డిగూడెం మండలం కూడా ఉంది.

మొత్తం ఈ 8 మండలాలకు కీలక బాధ్యలు నిర్వహించే ఏఈలు లేకపోవడం విడ్డూరం. పోలవరం నియోజకవర్గం 7 మండలాలతో పాటు జంగారెడ్డిగూడెం మండలంతో కలిపి, 5 ఆర్ అండ్ బి సెక్షన్లు ఉన్నాయి. ఈ 5 సెక్షన్లుకు గత మూడు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయి.ఈ 7 మండలాల ఏఈల బాధ్యతలను,సబ్-డివిజన్ డిఈఈ బాధ్యతనుడీఈఈ ఒక్కరే గత 3 సం.రాలుగా నిర్వహిస్తున్నారు. పోలవరం నుంచి కుక్కునూరు, వేలేరుపాడు వరకూ దాదాపు 120 కిలోమీటర్లు పరిధి గల ఈ సబ్-డివిజన్ లో మొత్తంలో మండల ఇంజనీర్లు లేకపోవడంతో రోడ్లు, భవనాల నిర్మాణ పనులను పర్యవేక్షించే పరిస్థితి లేవు. ఈ మూడు శాఖల సబ్-డివిజన్ పరిధిలో మండల స్థాయి ఇంజనీర్ల కొరత కారణంగా ఈ ప్రాంతంలో జరుగుతున్న రోడ్లు, భవనాలు, వాటర్ ట్యాంకులు, డ్రెయినేజి నిర్మాణ పనుల్లో నాణ్యత కొరవడుతుందని విమర్శలు వెల్లువస్తున్నాయి. 2018 నుంచి ప్రభుత్వం ఇంజనీర్ల నియామకాలు చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని ఇంజనీరింగ్ శాఖలో చెప్పుకుంటున్నారు.

# మండల వ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు.



**ఉండి, మేజర్ న్యూస్:** ఉండి మండల వ్యాప్తంగా అన్ని శాఖల కార్యాలయాల్లో రిపబ్లిక్ డే ఘనంగా నిర్వహించారు. ఉండి మండల తాహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను తాహసిల్దార్ కావడి నాగార్జున ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని భారత రాజ్యాంగం అమలు మొదలైన రోజును రిపబ్లిక్ డే గా జరుపుకుంటామని వారు తెలిపారు రాజ్యాంగాన్ని పౌరులంతా గౌరవించాలని ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ సూర్యనారాయణ రాజు, మండల రెవెన్యూ అధికారి రేవు కార్తీక్, ఏఎస్ఐ డివి శ్రీనివాసరావు తో పాటు వీఆర్వోలు వీఆర్ఏలు తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

# జలవనరుల శాఖ క్వాలిటి కంట్రోల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**ఏలూరు, మేజర్ న్యూస్ :** జలవనరుల శాఖకు చెందిన ధవలేశ్వరం క్వాలిటీ కంట్రోల్ , విజిలెన్స్ అండ్ ఎంక్వయిరీస్ సర్కిల్ పరిధిలోని జిల్లా సబ్ డివిజన్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసిల్దార్,సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణనిస్తున్నగుబ్బల నాగేశ్వరావును, పలువురు సామాజికవేత్తలను బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(బోఫ్) జాతీయ అధ్యక్షులు,జలవనరుల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ దేశ ప్రజలను హెచ్చరిస్తూ ఆనాటి రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడిన మాటలను వివరించారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న శాసనమండలి మాజీ సభ్యులు,ప్రముఖ సంఘ సేవకులు ఆర్ఎస్సార్ మాస్టారు,గుడిపాటి నరసింహారావు,పోణంగి ఫణీంద్ర మాట్లాడుతూ రాజ్యంగం గొప్పతనాన్ని వివరించి , చిన్నపిల్లల తో పాటు దేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోఫ్ నాయకులు ద్రోణాదుల శ్రీనివాసు,సుబ్బారావు ,రత్నబాబు, రాంబాబు, పెరియార్, రవీంద్రనాథ్, మధు, సౌజన్య, ప్రకాశం, అనిల్, టీకే రాజా, రోహిత్,కుమార్, విజయ్, వెంకన్న, శ్రీను, కోటేశ్వరరావు, చిన్నారి శాస్త్రి, ఇంజనీర్లు మల్లికార్జునరావు, ప్రిసిల్లా, మిదిలేష్, మాధవరావు, తేజ,తదితరులు ప్రసంగించారు.

## తనువు చాలించి మరో ఐదుగురికి ప్రాణం పోశారు



**కామవరపుకోట, మేజర్ న్యూస్ :** తడికలపూడి కి చెందిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆత్మీయ కమిటీ చైర్మన్ అత్యం వెంకటేశ్వరరావు ఆదివారం ఉదయం మృతి చెందారు.ఆయన పార్థివ దేహాన్ని ఆశ్రం హాస్పిటల్ వైద్య కళాశాలకు కుటుంబ సభ్యులు దానం చేశారు. కాగా వెంకటేశ్వరరావు తనువు చాలించినా ఆయన అవయవాలతో మరో ఐదుగురికి ప్రాణం పోసారని మానవత సభ్యులు తెలిపారు.ఆయన మృతి మానవత కుటుంబానికి తీరని లోటు అని సంస్థ సభ్యులతో పాటు పలువురు రాజకీయ, సామాజిక నాయకులు తమ సంతాపంలో పేర్కొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



**కుక్కునూర్, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని అన్ని ప్రభు త్వ కార్యాలయాల్లోఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది అందులో భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు రమేష్ బాబు జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఎంతో ఆదర్శమని నేటి భావితరాల పౌరులకు రాజ్యాంగంపై అవగాహన ఎంతో అవసర మని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు డిప్యూటీ ఎంపీడీవో నరసింహారావు వివిధ శాఖల అధికారులు వివిధ పార్టీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో సోమ వారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ చిత్రపటానికి, మహాత్మా గాంధీ, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ సిబ్బంది, స్థానిక నేతలు,పలు పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత ఉపాధి చట్టాన్నే కొనసాగించాలి



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** పాత ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి సమర్పించారు.గ్రామీణ పేదల హక్కు ఉపాధి చట్టాన్ని కుదించడం వలన కోట్లాది కార్మికులకు అన్యాయం జరుగుతోందని,ఉపాధి చట్టాన్ని నిర్వేయం చేస్తే ప్రతిఘటిస్తామని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు మడివి దుర్గారావు,మండల కార్యదర్శి ధర్మల రమేష్,వెంకటేశ్వర్లు, కురుమళ్ళ శ్రీను,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉండి లో ప్రారంభానికి సిద్ధమైన అన్న క్యాంటీన్




**ఉండి,మేజర్ న్యూస్:** పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ మండల కేంద్రమైన ఉండి లో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకొని ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యిందని మండల పార్టీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు చొరవతో అన్న క్యాంటీన్ ఉండి గ్రామానికి తీసుకురావడం జరిగిందని ఆయన ఆదేశాలు అనుసారం అన్నా క్యాంటీన్ శరవేగంగా నిర్మాణం జరుపుకోవడం విశేషం అన్నారు. త్వరలోనే డిప్యూటీ స్పీకర్,ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు చే ప్రారంభోత్సవం జరుగునని ఆయన అన్నారు అన్న క్యాంటీన్ చుట్టూ ఫెన్సింగ్,మొక్కలు వేయడానికి టిడిపి సీనియర్ నాయకుడు ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు ఇచ్చిన మాట ప్రకారం ఆయన జ్ఞాపకార్థం వారి అల్లుళ్లు మహేష్ రాజు, దిలీప్ రాజు ముందుకు వచ్చి 3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని వారు తెలిపారు ఈ సందర్భంగా మండల టిడిపి తరపున దివంగత నేత సాగిరాజు సాంబశివరాజు కుటుంబ సభ్యులకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు అన్న క్యాంటీన్ ద్వారా పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా ముందుకు తీసుకు వెళ్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కరిమెరక శ్రీనివాస్, యశోద కృష్ణ, పొత్తూరి ప్రసాద్ రాజు, మహేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్** మండల కేంద్రం కొయ్యలగూడెంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద పరిపాలనాధికారి, డిప్యూటీ ఎంపీడీఓ కె.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీఓ కిరణ్ కుమార్ అవార్డు అందుకోవడానికి ఏలూరు వెళ్లినందున పరిపాలనాధికారి పతాకావిష్కరణ చేసారని కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ, డిప్యూటీ ఎంపీడీఓ. సతీష్, సీనియర్ అసిస్టెంట్ స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. స్థానిక పంచాయతీరాజ్ సబ్-డివిజన్ కార్యాలయం వద్ద మండల ఏ.ఈ. సురేష్ జెండా ఎగురవేశారు. పరింపూడి పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ అభివృద్ధి అధికారిణి రుక్మిణీబాయి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

– తాహశీల్దార్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణపై విమర్శలు –

స్థానిక మండల తాహశీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని తాహశీల్దార్ నాగరాజు, స్థానిక (కొయ్యలగూడెం) పీఏసీఎస్ పర్సన్ ఇన్-చార్జి దుగ్గిన శ్రీనివాసుతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ఆ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావటంతో ఆ కార్యక్రమం వివాదాస్పదమైంది. ప్రొటోకాల్ ప్రకారం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ గా ఉన్న తాహశీల్దార్ జెండాను ఆవిష్కరించవలసి ఉందని అంటున్నారు. కానీ, నిబంధనలు, ప్రొటోకాల్ కు విరుద్ధంగా తాహశీల్దార్ నాగరాజు, సొసైటీ పర్సన్ ఇన్-చార్జితో కలిసి జెండాను ఎగురవేయడం ఆ ఫొటో ప్రత్యేకంగా విడుదల చేయడం పలు విమర్శలకు దారితీస్తుంది.

## ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ గణతంత్ర వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు కార్యాలయాలను రంగురంగుల జెండాలతో రంగవల్లులతో ముస్తాబ్ చేశారు. ఉదయం 8 గంటలకు అన్ని కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

తహసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ ఉదయ భాస్కర్ ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీడీవో రత్నకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను వివరించారు.

అనంతరం విద్యార్థులకు తోటి వారికి మిఠాయిలను పంచిపెట్టారు. ఆయా కార్యక్రమాలలో జడ్పిటిసి మల్లం వసంతరావు ఎంపీపీ కోర్స పోచమ్మ, సర్పంచులు చిర్రి జగదాంబ, వనమా రాంబాబు, కొప్పుల సత్యనారాయణ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచారశాఖ సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలు







**ఏలూరు,మేజర్ న్యూస్ :** విధులలో ఉత్తమ సేవలందించిన సమాచార శాఖ సిబ్బందికి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రశంసా పత్రాలు అందించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం జిల్లా సమాచార. పౌర సంబంధాల శాఖ ఏలూరు కార్యాలయంలో ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్‌గా పనిచేస్తున్న యూ.సురేంద్రాధ్, డివిజినల్ పౌర సంబంధాధికారి సిహెచ్. కనకదుర్గ ప్రసాద్ , టెక్నికల్ సభార్డినేట్ ఎస్. గంగాధర్, ఫోటోగ్రాఫర్ పి.సాగర్ లు ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పాత్రలకు ఎంపికయ్యారు. డివిజినల్ పౌర సంబంధాధికారి సిహెచ్. కనకదుర్గ ప్రసాద్ , టెక్నికల్ సభార్డినేట్ ఎస్. గంగాధర్, ఫోటోగ్రాఫర్ పి.సాగర్‌లు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ గా పనిచేస్తున్న యూ. సురేంద్రాధ్ రాష్ట్ర గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్ల విధులకు హాజరుకావడంతో సదరు ప్రశంసా పత్రాన్ని సిబ్బంది అందుకున్నారు. యూ. సురేంద్రాధ్ , సిహెచ్. కనకదుర్గ ప్రసాద్, ఎస్. గంగాధర్, పి . సాగర్ లను కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పోడూరు, మేజర్ న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పోడూరు మండలం తాహాసిల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ ముందుగా జాతీయ పతాకావిష్కరణ చేసి అంబేద్కర్,గాంధి,స్వాతంత్ర సమర యోధులు ఫోటోలుకు పూలమాలలు వేసి నివాలార్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి , టీడీపీ మండల ప్రెసిడెంట్ రమేష్ రాజు ,పార్టీ ముఖ్య నాయకులు గణపతినీడి రాంబాబు , వైస్ ఎంపీపీ చినబాబు,ఎంపీడీఓ, ఎంఈఓ, డీటీ, ఆర్ ఐ రాంబాబు , కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**పెదవేగి, మేజర్ న్యూస్:** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పెదవేగి మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయంలోనూ, పాఠశాలల్లో ను, పోలీస్ స్టేషన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెదవేగి ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ భ్రమరాంబ పతాకావిష్కరణ చేసి చిన్నారులకు తీపి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలితంగా లభించిన స్వతంత్ర భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రచించిన భారత రాజ్యాంగాన్ని 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని వివరించారు. అదేవిధంగా సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో ఏలూరు పీఠశీ రికార్డు జనరల్ ఫాదర్ పి బాల పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ , సెక్రటరీ జి మోజేస్, కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫిలిప్స్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ ఉష తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో పోలీస్ స్టేషన్లను పథకావిష్కరణ చేసి చిన్నారులకు తీపి మిఠాయిలు పంచారు.

## యోగా గురువు రామకృష్ణను సత్కరించిన కలెక్టర్ నాగరాణి



**భీమవరం/ తాడేపల్లి గూడెం, మేజర్ న్యూస్;** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక కేటగిరీ యోగ మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో నిస్వార్ధ సేవలు అందించినందుకు గాను ఆరా ఫౌండేషన్ యోగ మాస్టర్ కరిబండి రామకృష్ణకు భీమవరంలో జరిగిన పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన రిపబ్లిక్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్, ఎస్పి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బరాయుడు సమక్షంలో అవార్డు ప్రదానం జరిగింది. పట్టణంలో పలు రంగాలకు చెందిన వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, యోగ బంధువులు యోగ మాస్టర్ రామకృష్ణ ని కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ సంబరాలు





**– ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో పాఠశాలల విద్యార్థులు దేశభక్తిని ప్రభోదించే రీతిలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో నూజివీడు కు చెందిన త్రివిధ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన "ఏ దేశమేగినా...ఎందుకాలిడినా ..ఏ పీఠమెక్కినా..ఎవ్వరెదురైనా" అంటూ దేశభక్తిని పెంపొందిస్తూ ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. , పెదపాడు పి ఎం శ్రీ కాకరాల చంద్రశేఖరరావు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల ప్రదర్శన,నూజివీడు కు చెందిన స్నేహ రైట్స్ చిల్డ్రన్ హోమ్ విద్యార్థినీ విద్యార్థులు 'హమ్ ఇండియా వాలే" అంటూ దేశ సమైక్యతపై సభికులను అలరించింది.బుట్టాయిగూడెం మండలం తెల్లంవారిగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు పాఠశాల విద్యార్థినులు కో కొల్లి వెయ్యాలి అంటూ గిరిజన సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆహూతులను అలరించింది. ఏలూరుకు చెందిన శ్రీ రెడ్డి చిన్నవెంకన్న శిష్య బృందం "వందే మాతరం"గీతానికి కర్ర సాము విన్యాసాలతో ప్రదర్శించిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

– బహుమతులు పొందిన ప్రదర్శనలు –

వీటిలో నూజివీడుకు చెందిన త్రివిధ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రదర్శనకుకు మొదటి బహుమతి, బుట్టాయిగూడెం మండలం తెల్లంవారిగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినుల ప్రదర్శనకు రెండవ బహుమతి, శ్రీ రెడ్డి చిన్నవెంకన్న శిష్య బృందం "వందే మాతరం" కర్ర సాము విన్యాసాలకు మూడవ బహుమతి లభించింది.

బృందాలకు మెమెంటోలను కలెక్టర్, ఎస్పీలు అందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు,జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ గాయత్రి,సెట్ వెల్ సిఇఓ కె. ప్రభాకరరావు,డిఎస్ డివో అజీజ్, తహసిల్దార్ గాయత్రి,వివిధ శాఖల అధికారులు, కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఢిల్లీ రిపబ్లిక్ డే వేడుకలలో 'కాపా' కు సత్కారం



**నూజివీడు, మేజర్ న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, రావిచెర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు ఘన సత్కారాన్ని అందుకున్నారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఢిల్లీలోని కర్తవ్యపద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావుకు మహాత్మా గాంధీ 150వ జయంతి స్మారక పురస్కారాన్ని అందజేశారు. గాంధీజీ కన్న కలలు 'గ్రామ స్వరాజ్యం' దిశగా అంకితభావంతో పనిచేస్తున్న వారికి ఇచ్చే ఈ పురస్కారం కాపా శ్రీనివాసరావుకు దక్కడం విశేషం. కాపా శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ నాయకునిగా గ్రామ సర్పంచిగా రావిచెర్ల గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. గ్రామ స్వరాజ్యాన్ని అందించే దిశగా అడుగులు వేసి విజయం సాధించారు. ఫలితంగా గణతంత్ర దినోత్సవ వేడుకలలో పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'దేశ రాజధానిలో, గణతంత్ర దినోత్సవ వేడుకల వంటి గొప్ప సందర్భంలో ఈ గౌరవం దక్కడం నా జీవితంలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ అధ్యయనమని అన్నారు. ఈ గుర్తింపు మర్చిపోలేనిదని, మధురమైన అనుభూతిని కలిగించిందని ఆనందోత్సవాలతో చెప్పారు.

## వాడ వాడలా గణతంత్ర వేడుకలు



**చాట్రాయి,మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వాడవాడలా గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చాట్రాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏఎస్ఐ గఫార్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి వందన సమర్పణ చేశారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. చనుబండ, సూరంపాలెం గ్రామాలలో సొసైటీ అధ్యక్షులు మోరంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆరుగొలను పేటలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వర ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు. అంగన్వాడి కేంద్రాల వద్ద అంగన్వాడి టీచర్లు, ఆయాలు జాతీయజెండా ఎగరవేశారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**భీమవరం,మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కలెక్టరేట్ పేరేడ్ గ్రౌండ్స్ లో సోమవారం వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మయూరి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సుజలం సఫలం గీతం,భారతీయ విద్యా భవన్ స్కూలు విద్యార్థులు,ఏ దేశమేగినా ఎందు కాలిడిన గీతం, పి ఎస్ ఎం మున్సిపల్ హై స్కూల్,విద్యార్థులు దిరణ దిరణ గీతం,రూట్స్ స్కూల్ తణుకు విద్యార్థులు నమో నమో గీతం, సెయింట్ మేరీ స్కూల్ విద్యార్థులు దేశమంటే మట్టి కాదో గీతం,ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యలమంచిలి విద్యార్థులు నేలమ్మ నేలమ్మ గీతం,మోగల్లు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు కర్ర సాము ప్రదర్శన,ఆహుతులను అధ్యంతం ఆకట్టుకున్నాయి.

పి.ఎస్.ఎం మున్సిపల్ స్కూల్ భీమవరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనకు ప్రథమ స్థానం, మోగల్లు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శనకు ద్వితీయ స్థానం,సెంటిమెరిస్ భీమవరం,భారతి విద్యా భవన్ భీమవరం విద్యార్థులు ప్రదర్శనకు తృతీయ స్థానం లభించాయి.

## వైసిపి కార్యాలయంలో ఘనంగా 77వ రిపబ్లిక్ డే వేడుకలు

**– జాతీయ జెండా ఆవిష్కరించిన వడ్డి రఘురామ్**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహాత్మా గాంధీజి, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ప్రతీ భారతీయుడు గర్వించదగ్గ రోజు ఈరోజు అన్నారు. ఇప్పుడు భారతదేశం పరిపాలన ఇంత సవ్యంగా జరగడానికి కారణం మన భారతరాజ్యాంగం అని కొనియాడారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 2 సంవత్సరాల 11 నెలల 18రోజులు ఎంతో ప్రయాసపడి ఎంతో పరిశోధన చేసి లిఖితపూర్వకంగా రాజ్యాంగాన్ని రచించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, మాకరాజు సతీష్, కాకర్ల శ్రీనివాస్, కలిశెట్టి తాతారావు,పట్నాల గణపతి, గంగాధర్, తానేటి అజయ్,విద్యార్థులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏక భారత దేశం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘనతే



**– గణతంత్ర వేడుకల్లో డాక్టర్ రామచంద్ర రాజు**

**వాసవి పెనుగొండ, మేజర్ న్యూస్:** భారతదేశం78 సంవత్సరాలు ఏకదేశంగా, ఓకే భరతజాతిగా నిలబడింది అంటే అది కేవలం భారత రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘనతేనని ఎస్వికెపి డాక్టర్ కె.ఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ సెక్రెటరీ కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్రరాజు వివరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరించారు. కళాశాల అధ్యక్షులు తాడి నాగిరెడ్డి పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు గణతంత్ర దినోత్సవాన్ని ముఖ్య పండుగగా జరుపుకుంటారని అన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత భారతదేశాన్ని పరిపాలించడానికి ఒక రాజ్యాంగాన్ని నిర్మించి అంబేద్కర్,కొంతమంది రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వాములుగా ఉండి ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని నిర్మించి భారతదేశాన్ని ప్రపంచ దేశాలకు గొప్ప సుసంపన్న దేశంగా పరిచయం చేశారని ఈ సందర్భంగా వారిని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కోట్ల వెంకటేశ్వరరావు , నూలి లక్ష్మణస్వామి, పెన్మత్స వెంకట సుబ్రహ్మణ్యం రాజు, నౌబత్తు స్వరాజ్యలక్ష్మి, కొల్లిపర వీర వెంకట సుబ్రహ్మణ్యం, కుడిపూడి శ్రీనివాసరావు, తాడి సాయి నాగేశ్వర బాపిరెడ్డి, బళ్ళ వెంకట రామకృష్ణారావు (రాంబాబు),అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.